# సేద్యాన్ని నిలబెట్టిందే కేసీఆర్ సర్కారు

- నీళ్లు తెచ్చినా.. వనపర్తికి పేరు తెచ్చినా..
- అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలి
- మరోసారి ఆదరిస్తే పెద్దజీతగాడిలా పనిచేస్తా
- ఆపద అని వచ్చిన ప్రతి ఒక్కరికీ సాయం చేశా..
- ఎన్నికల ప్రచారంలో మంత్రి నిరంజన్‌రెడ్డి
- గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో ముమ్మర ప్రచారం


ఏదుట్లలో ప్రచారంలో పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 14 : రైతులకు సాగునీరు, నిరంతర కరెంట్, సాగుకు పెట్టుబడి, పండించిన పంటకు మద్దుతు ధర కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తూ సేద్యాన్ని నిలబెట్టిందే కేసీఆర్ సర్కారు అని వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డితో కలిసి గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లోని మున్ననూర్, జయన్నతిరుమలాపురం, ఏదుట్ల, చెన్నారం, గొల్ల పల్లి, చీర్కపల్లి, ఏదుల, అనంతాపురం, కొంకల పల్లి, గౌరిదేవిపల్లి, బండరా విపాకుల, శానాయిపల్లి, నాగపూర్, రేవల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భారీగా పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రైతులకు సాగు నీరు ఇచ్చానని, వనపర్తి జిల్లాకు పేరు తెచ్చానని, మరోమారు ఆశీర్వదించి ఆదరించి ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపితే పెద్ద జీతగాడిలా పని చేస్తామ న్నారు. కేసీఆర్ సర్కారు వల్ల లబ్ధిపొందని ఇల్లులేదన్నారు. దశల వారీగా గృహ లక్ష్మి పథకం ద్వారా ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 3లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచామని, సీఎం కేసీఆర్ అంకుంటిత దీక్షతో పని చేయడం వల్లే సాధ్యమైందన్నారు. ఉపాధి కరువై కడుపుచేత పట్టుకొని బతుకు దెరువు కోసం దూర ప్రాంతాలకు వలసలు పోయే పరిస్థితులు పో యాయని, కేసీఆర్ సర్కార్ వచ్చాక వలసలు ఆగిపోయాయని, సాగునీటి రాకతో ప్రతి చేతికి పని దొరకడంవల్ల రైతులు, రైతు కూలీలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ఆపద అని వచ్చిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా చేతనైన సాయం చేశామన్నారు. నియోజకవర్గంలో 216 గ్రామాలు, తండాల్లో ఒకటి, రెండు మినహా దాదాపు అన్ని గ్రామాలకు సాగునీరు తీసుకొచ్చామన్నారు. రైతుల పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మిట్ట ప్రాంతాలకు సాగు నీరు అందించేందుకు 64 మినీ లిఫ్టులు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు అడిగిన పనులన్నీ చేసి మీ ఊర్లకు వచ్చాను నాపనితీరు చూసి గతంలో భారీ మోజార్టీ ఇచ్చారు. మీరిచ్చిన ప్రోత్సాహంతో అలుపెరుగకుండా ఐదేండ్లు పని చేసి రాష్ట్ర స్థాయిలో వనపర్తికి మంచి పేరు తీసుకొచ్చామన్నారు. మరో సారి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి ..మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. 11సార్లు రాష్ట్రం లో కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే పాలమూరును ఎండబెట్టి పల్లెలను వల్లకాడు చేసిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ వెనక్కుపోతుంది. రైతుబంధు ఆగిపోతుంది. పచ్చని సంసారంలో నిప్పులు పోసుకున్నట్లు అవుతుందన్నారు. రైతులకు పెద్ద జీతగాడిలా పనిచేస్తున్నా, వనపర్తికి మంచి పేరు తీసుకొచ్చానన్నారు. 23ఏండ్ల కింద జెండా పట్టుకుని ఉద్యమం చేసినం, స్వరాష్ట్రం సాధించినం, అభివృద్ధి చేసి చూపించామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. అనంతరం మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా క్షేమం కోసం పరితపించే నాయకుడు, వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడోసారి కేసీఆర్ సర్కార్ అధికారంలోకి రావడం పక్కా అని ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, బోర్ల భీమయ్య, ఎంపీపీ అడ్డాకుల సంధ్య, బంకల సేనాపతి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగం తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు రఘు యాదవ్, వైస్ చైర్మన్ గువ్వల రాములు, రైతుబంధు మండల అధ్యక్షులు తిరుపతియాదవ్, నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కోదండం, రఘురామారావు, సర్పంచులు శేఖర్‌యాదవ్, శ్రీలత, రమేశ్, సునీల్, ఇందిర, నాగమణి, బాల్‌రెడ్డి, జగదీశ్, పార్వతమ్మ, లక్ష్మి, జ్యోతి, గౌతమి ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, శ్రీశైలం, నరేందర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ రాక..రేపటి భవిష్యత్‌కు మరింత భరోసా

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన సింగిల్ విండో మాజీ చైర్మన్


జిల్లా కేంద్రంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సహదేవ్ యాదవ్ , ఉపసర్పంచ్ శేఖర్

వనపర్తి, నవంబర్ 14 : మీలాంటి నాయకులు బీఆర్ఎస్‌లోకి రావడం.. రేపటి భవిష్యత్ నిర్మాణానికి మరింత భరోసా కల్పించినట్లువుతుందని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని మంత్రి నివాసంలో మంత్రి సమక్షంలో సింగిల్ విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సహదేవ్‌యాదవ్ చందాపూర్ ఉప సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌తో కలిసి చందా పూర్ గ్రామానికి చెందిన 100 కాంగ్రెస్ నాయకులు, అలాగే నాచహళ్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మనోహర్ ఆధ్వర్యంలో మరో 8మంది కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న భవిష్యత్తులో మరింత అభివృద్ధికి మీ తోడు ఎంతోగానో తోడ్పాటునందిస్తుందన్నారు. అనంతరం మాజీ సింగిల్ విండో చైర్మన్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సహదేవ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చాలా కాలంగా పని చేస్తున్న గుర్తింపు లేదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీ టికెట్లు అమ్ముకొని నిజాయితీకి వెన్నుపోటు పొడిచారని, వనపర్తిలో నిజాయితీకి తావు లేకుండా మోసగాళ్లకు టికెట్ ఇచ్చి కాంగ్రెస్ నిజాయితీ గల నాయకుల మనోభావాలను దెబ్బతీసిందని, రానున్న ఎన్నికల్లో వెన్నుపోటు దారులను ఓడించా లంటే అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లా ఇంత అభివృద్ధి చెందడం నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మంత్రి చేస్తున్న కృషి అభినందనీయమైనదని, అందుకు తప్పక జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ కారుగుర్తుకు ఓటు వేసేలా ప్రభుత్వ పథకాలు వారికి వివరిస్తామన్నారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ అధ్యక్షుడు జిల్లా గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, చందాపూర్ సర్పంచ్ చెన్నారెడ్డి, క్రమశిక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు రాము, బీరయ్య, ఉస్మాన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

గోపాల్‌పేట, నవంబర్ 14 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రేవల్లి మండలం చెన్నారం, ఏదుల మండల కేంద్రానికి వచ్చిన మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో చెన్నారం గ్రామానికి చెందిన 20 రజక సంఘం నాయకులు, ఏదులలో ఖిల్లాఘణపురం మండలం మానాజీ పేటకు చెందిన 40 మంది ఆయా పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జె. నిరంజన్, జె. వెంకటయ్య, జె.కృష్ణయ్య, నాగశేషి, బాలస్వామి, పర్వతాలు, బక్క బాలయ్య, రాముడు, దానయ్య, సింగారపు నిరంజన్, రవి, సుబ్బయ్య, మల్లేశ్, కుర్మయ్య, బాలపీరు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భీమయ్య, ఎంపీపీ సేనాపతి, సర్పంచ్ రమేశ్, మాజీ సర్పంచ్ స్వామిరెడ్డి తదితరులు ఉన్నారు.


ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల పనుల పై సమీక్ష నిర్వహిస్తున్న నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు సోమేశ్ మిశ్రా

వనపర్తి, నవంబర్ 14 : ఎన్నికలు సజావుగా నిర్వహించేలా సంబంధిత నోడల్ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని వనపర్తి నియోజకవర్గ సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎన్నికల వ్యయపరిశీలకులు రాజేంద్రసింగ్‌లతో కలిసి ఆయన నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచినీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, పోలింగ్ సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు చే యాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలు పెట్టించి నిఘా పెట్టేవిధంగా చూడాలన్నారు. జిల్లాలో ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎస్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా రాత్రివేళ్లలో మరింత నిఘా పెంచాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరిగితే వాటి పై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సరైన పూర్తి శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికలపై 1950, సీ విజిల్ యాప్‌కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు నిర్ధిష్ట సమయంలోపే పరిష్కరించాలన్నారు. స్వీప్ యాక్టివిటీల ద్వారా ఓటరు అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని గత ఎన్నికల్లో పోలింగ్ శాతం కంటే ఈ సారి ఎక్కువగా పోలింగ్ శాతం నమోదు కావాలని సూచించారు.

### పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిగితే చర్యలు.

ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేంద్రసింగ్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా పెద్దమొత్తంలో ఏదైనా అనుమానం కలిగించేటట్లు లావాదేవీలు జరిగితే వెంటనే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ము ఖ్యంగా మద్యం అమ్మకాల్లో జరిగే రోజువారి లావాదేవీల్లో, మద్యం నిల్వలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఏదైనా తెలియని వాహనాల్లో అనుమానాస్పద వస్తువులు సామగ్రి రవాణా జరిపితే వాటిపై దృష్టిసారించాలన్నారు. బెల్ట్ దుకాణాలు వారిని గుర్తించి ఇప్పటికే వాటిని నియంత్రించారని ఎన్నికలు పూర్త య్యేవరకు వాటి ఇతర రోజువారీ వ్యాపార సైతం మూసి ఉంచేవిధంగా వాటి వ్యాపార అనుమతులు తాత్కాలికంగా రద్దు చేయాలని సూచించారు.

### పీపీపీ ద్వారా యాక్షన్ ప్లాన్...

ఈ సమావేశంలో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఇప్పటి వరకు చేపట్టిన కార్యాచరణ, యాక్షన్ ప్లాన్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు స్వీప్ యాక్టివిటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాజాత బృందంతో యువ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, మహిళలకు ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు పీవో, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కోసం ఈవీఎం , ఎన్నికల సామగ్రి ఎలక్టోరల్ రోల్ సిద్ధం చేశామని, సెక్టార్ల వారీగా రూట్ మ్యాప్‌ను పోలింగ్ కేంద్రాల వివరాలు, బస్సులు, రవాణా వ్యవస్థను సిద్ధం చేశామని పరిశీలకులకు వివరించారు. ఎన్నికల నిర్వహణ నిష్పక్ష పాతంగా జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ వల్లే చేపలు అమ్ముతున్నాం..



వనపర్తి పట్టణంలోని 15వ వార్డులో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్ర తినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రచారం నిర్వహిస్తుండగా పక్కనే చేపలు అమ్మే వారి వద్దకు వెళ్లి కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. దీనికి స్పందిస్తూ ఆ మహిళ సీఎం కేసీఆర్ దయ వల్లే మేము చేపలు అమ్ముకొని బతుకుతున్నాం.. కేసీఆర్ చెరువులు, రిజర్వాయర్లలో ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేయడంతో జిల్లాలో మత్స్య సంపద బాగా పెరిగింది.. దీంతో ఎంతోమంది చేపల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. మా ఓటు కారు గుర్తుకే అని తెలిపారు.

-వనపర్తి నమస్తే తెలంగాణ , ఫొటోగ్రాఫర్